లాటరీ పద్ధతిలో "స్మార్ట్ స్ట్రీట్ బజార్" దుకాణాల కేటాయింపు

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మైపాడు గేటు రోడ్డు, జాఫర్ సాహెబ్ కాలువ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టులో 120 దుకాణాలను లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు శుక్రవారం కేటాయించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయములోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా లాటరీ విధానాన్ని లబ్ధిదారుల సమక్షంలో అమలు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి లీలా రాణి, నెల్లూరు నగరపాలక సంస్థ సెక్రటరీ శ్రీలక్ష్మి, ట్రాఫిక్ సి.ఐ లు రామకృష్ణ, వెంకటరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫీసర్ ప్రణతి ఫోరా, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది సుధాకర్, కవిత పాలుగొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 23 ఆగస్టు, 2025 | 4 పేజీలు

అధికారులు అన్నదాతలకు అండగా వుండండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : గత ప్రభుత్వం విస్మరించిన రైతు బంధుపథకాన్నిపునరుద్ధరించి నామ మాత్ర వడ్డీతో అన్నదాతలకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి. కోవూరు మండలం పడుగుపాడు పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో జరిగిన ముదివర్తి, పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల ప్రమాణ స్వీకారంలో ఆమెకు రైతులు ఘన స్వాగతం పలికారు.కో ఆపరేటివ్ అధికారుల సమక్షంలో పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ గా నాగారెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, డైరెక్టర్లుగా నర్రా శ్రీనివాసరావు, నాగిరెడ్డి జయశంకర్ ముదివర్తి సొసైటీ ఛైర్మన్‌గా తన్నీరు రాజయ్య, డైరెక్టర్లుగా బాదుగ మస్తానయ్య, వరికొండ సుబారావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో వుంచుకొని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఆర్థిక చేయూతనిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని కొనియాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకృషి చేస్తున్నారన్నారు. గత రబీ సీజన్ లో ధాన్య సేకరణ చేసిన 24 గంటలలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసినట్టుగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కూడా రైతుల నుంచి ధాన్య సేకరణ చేయాలని మంత్రిని కోరినట్లు ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జమ్మిపాలెం గ్రామానికి టిడిపి కార్యకర్త మల్లపాటి సుధీర్ కుటుంబ సభ్యులకు పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కును అందచేశారు. బాధిత కుటుంబానికి విపిఆర్ ఫౌండేషన్ అండగా వుంటుందన్నఎమ్మెల్యే ముదివర్తి, పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఛైర్మన్లు, డైరెక్టర్లుగా సేవాభావం కలిగిన వ్యక్తులను నియమించామన్నారు. అధికారులు, రైతులుగతంలో సహకార సంఘ ఛైర్మన్లుగా పని చేసిన అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని రైతులకు అండగా వుండాలని కొత్తగా బాధ్యతలు చేపట్టిన సహకార సంఘ పాలక వర్గాలను కోరారు. విత్తనాలు, ఎరువుల సరఫరాతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసి అన్నదాతల ఆదుకునే బాధ్యత సహకార సంఘాల పై వుందన్న విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పడుగుపాడు సొసైటీ అభివృద్ధికి కృషి చేసిన పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డిని ఆమె ప్రశంసించారు.ఇటీవల "పడుగుపాడు అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ"

ఆధ్వర్యంలో హెచ్ పి సి ఎల్ భాగస్వామ్యంతో ఇనుమడుగులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి సహకార సంఘాలకే ఆదర్శంగా నిలిచిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రగతి పథంలో దూసుకుపోతున్న పడుగుపాడు సొసైటీ మరింత అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కోవూరు తహసీల్దారు సుబ్బయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, టిడిపి మండల కార్యదర్శి కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పి-4 తో పేదల జీవితాల్లో వెలుగులు: ఆర్డీఓ

విశాలాంధ్ర–ఆత్మకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పి–4 పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్టనర్ షిప్ పథకాన్ని ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో దాతలు, పేదల మధ్య అనుసంధాన కర్తగా నూటికి నూరు శాతం ఆచరణ సాధ్యం చేసి పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు ఆర్డీఓ పావని చేస్తున్న కృషి ని డివిజన్ పరిధిలోని ప్రజలు హర్షిస్తున్నారు. పి4 పథకంతో పేదరికాన్ని రూపుమాపి అసమానతలు లేని సమాజాన్ని తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తలపెట్టారు. ఈ పథకం కింద సమాజంలో ధనవంతులు పేదకుటుంబాలను దత్తత తీసుకొని వారిని సామాజికంగా అభివృద్ధి పదంలో నడిపి వారి జీవితాలను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకు వచ్చి పసిడి వెలుగులు నింపడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం.అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతాధికారులకు పథకం అమలు బాధ్యతలను అప్పగించింది.పి4 పథకాన్ని విజయవంతం చేయుట ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చి ముఖ్యమంత్రి తన పై పెట్టుకున్న నమ్మకాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి సత్ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలను అమలుపరుచుట ద్వారా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ కు పి 4 అమలులో తగిన గుర్తింపు తీసుకు వచ్చేందుకు ఆర్డీఓ పావని ప్రణాళిక బద్దంగా చేస్తున్న కృషిని డివిజన్ ప్రజానీకం కొనియాడుతున్నారు.పి4 పథకాన్ని విజయవంతం చేసి డివిజన్ లో పేదవారికి బంగారు కుటుంబాల కింద ఔత్సాహికులకు దత్తత ఇప్పించి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆర్డీఓ ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. జిల్లా లోని మిగతా రెవిన్యూ డివిజన్ల కంటే ఆత్మకూరు డివిజన్ ఈ పథకంలో నూటికి నూరు శాతం విజయవంతమై పి4 తో తగిన గుర్తింపు తీసుకు వచ్చేందుకు ఆర్డీఓ పావని చేస్తున్న కృషి విజయవంతం కావాలని డివిజన్ లోని ప్రజానీకం అభిలశిస్తున్నారు.పేదరికం లేని సమాజాన్ని సఫలం చేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఫలప్రదమై ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో పేద ప్రజలకు మేలు చేకూరడం హర్షనీయమని అందుకు ఆర్డీఓ ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు సాగుతున్న తీరు ఆదర్శ ప్రాయమని డివిజన్ లోని అన్ని శాఖల అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా ఆర్డీఓ పావని ప్రత్యేక శ్రద్ధతోఈ పథకం నూరు శాతం విజయవంతానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం నెల్లూరు బారాషహీద్ దర్గా ప్రాంగణంలోని టూరిజం అతిథి గృహంలో ఆధునీకరించిన పర్యాటక శాఖ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్యాలయం చాలా బాగుందని కితాబిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టూరిజం ప్రదేశాల్లో పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు, మ్యూజియంలు, బీచ్‌ల విశేషాలను, వసతి సౌకర్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. పర్యాటకులకు ఆహ్లాదం అందించడమే లక్ష్యంగా పర్యాటక కేంద్రాలను తీర్చిదిద్దాలని సూచించారు.తొలుత పర్యాటక శాఖ కార్యాలయ ప్రాంగణాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఉషశ్రీ, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బుగ్గేశ్వరస్వామి దేవస్థానంలో వైభవంగా మాసశివరాత్రి

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు మండలంలో ఆకలి వలస సమీపంలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి అభయారణ్యములో వెలిసియున్న శ్రీ బుగ్గేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం అత్యంత వైభవం గా ఆరవ మాసశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భముగా ఉదయం 8 గంలకు పంచామృతా భిషేకములు, హెూమం, మహాపూర్ణా హుతి ,ఉదయం 11గం లకు శివ పార్వతుల కళ్యా ణము వైభవంగా జరుగింది. భక్తులు నెత్రానందంగా కళ్యాణం మహెూత్స వాన్ని తిలకించి పునీతులైనారు. మధ్యాహ్నం12 గం లకు అన్నప్రసా దకార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నియు దేగా చంద్రశే ఖర్ రెడ్డి,జయమ్మ:దేగా నారాయణ రెడ్డి,శకుంతలమ్మ:దేగా రవీంద్ర రెడ్డి, దేవసేనమ్మ,దేగా వెంకటనరసారెడ్డి, భునేశ్వరి లు నిర్వహించడం జరి గింది.వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లెకుండా ఆలయ కార్య నిర్వ హకులు ఆకలి వలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి అద్వార్యాన కమి టి సభ్యులతో అన్ని సౌకర్యాలు కల్పించారు.

ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలం లోని మాదన్నగారిపల్లి జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఇన్చార్జ్ ఎంపీడీవో భవాని తనిఖీ చేశారు. సమయపాలన చేస్తూ కొలతల ప్రకారం పనులు చేపట్టాలని ఆమె కూలీలకు వివరించారు. పని ప్రదేశంలో గ్రామీణ అభివృద్ధి శాఖ నిర్దేశించిన విధంగా పనికి వచ్చినప్పుడు పని నుంచి వెళ్లేటప్పుడు రెండు ఫోటోలు క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమేష్, ఏపీవో సునీల్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి మండపానికి అనుమతి తప్పనిసరి సీఐ

విశాలాంధ్ర-కావలి: కావలి రూరల్ మండలంలోని ప్రజలకు వినాయక చవితి ఉత్సవాలు శాంతి-భద్రత-సామరస్యంతో జరుపుకోవాలని ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,గణేష్ విగ్రహప్రతిష్టాపన మరియు ఉత్సవాల సమయంలో అనుసరించవలసిన ముఖ్యమైన మార్గద ర్శకాలు: వినాయకచవితి, ఉత్సవాలు పోలీస్ ,మున్సిపల్ ,విధ్యుత్ శాఖల అధికారుల అనుమతితో నిర్వహించాలి.ఇ అనుమతి తప్పనిసరి: ఏవైనా గణేష్ మండపాన్ని బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలంటే పోలీస్ నుండి అనుమతి తప్పనిసరి.

మున్సిపల్ కార్మికుల 4వ మహాసభ

విశాలాంధ్ర-కావలి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ పట్టణ మున్సిపల్ కార్మికుల నాలు గవ మహాసభ షాదీ మందిర్ లో తురక సీనయ్య, ల్. రాజ్య లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్య దర్శి కే పెంచల నరసయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై సిఐటియు యూనియన్ కార్మికులకు అండగా ఉండి అలుపెరగని పోరాటాలు చేస్తున్నదని ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని గత ప్రభుత్వం కార్మి లకు అనేక హామీలను ఇచ్చి అమలు చేయలేదని ఇప్పటికి ప్రభుత్వం కార్మికుల సమ స్యలను పరిష్కరించకుండా కార్మికులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించాలని చూస్తు న్నదని ఇది చాలా దుర్మార్గమని ఇటీవల నెల్లూరులో కార్మికులను కాంట్రాక్టర్ కు అప్పగిం చడంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించి కార్మికులు విజయం సాధించారని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు కొనసాగించాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే రహీన బేగం మాట్లాడుతూ కార్మికులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కష్టాలు తీరుతాయని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల సమస్యలు పరిష్కరించే ఆలోచన ఈ ప్రభుత్వంలో కనపడటం లేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు మునిసిపల్ కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని మీ పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై కృష్ణమోహన్, ఎస్ వెంకయ్య లు తోపాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

26 మందికి 32 లక్షల రూపాయల ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆపన్నహస్తం అందిస్తూ ఆదుకుంటున్నారని అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని 26 మంది అనారోగ్య పీడితులకు 32 లక్షల 2 వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో 14 విడతలుగా 262 కుటుంబాలకు 3 కోట్ల 13 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రజల అవసరాలు గుర్తించే మానవతావాదిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ అన్నారు. 100 రూపాయల సభ్యత్వం ద్వారా పార్టీ సభ్యత్వం పొందిన కోవూరు నియోజకవర్గానికి చెందిన మల్లపాటి సుధీర్ అనే కార్యకర్త చనిపోతే వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పేద,మధ్య తరగతి వర్గాలకు అండగా వుంటూ కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలు ఆరోగ్యంగా వుండాలని భవిష్యత్తులో ప్రభుత్వం ప్రజల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరు పేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, పాశం శ్రీహరి రెడ్డి, యాకసిరి వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర -కలువాయి : స్థానిక శివ సాయి జూనియర్ కాలేజ్ నందులో శుక్రవారం ఏఎన్ఎం చంద్ర సుధ, ఎంఎల్ హెచ్ పి షారుణ్ లు విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈనెల 23 వరకు వ్యాధి నిరోధక టీకాలు విద్యార్థులకు వేరు ఉన్నట్లు తెలిపారు. 10 నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలకు టెటానాస్ డిఫ్తీరియా వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్లు నరేంద్ర కుమార్, శ్రీనివాసులు,ఆశా వర్కర్లు ఝాన్సీ, పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

విశాలాంధ్ర:- మనుబోలు: మనుబోలు లోని విష్ణు దేవాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. శుక్రవారం అర్చకులు హనుమాచార్యులు తెల్లవారు జామునే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి పంచామృత అభిషేకాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేకంగా ధాన్యలక్ష్మి అమ్మవారిగా అలంకరించి పల్లకిలో కొలువు తీర్చారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో సాము హికంగా మహిళలతో కుంకుమార్చన కార్యక్రమము నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజల నిర్వహించి టెంకాయలు కొట్టి అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకుని ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పుష్పాలంకరణకు కుడుముల వెంకటరమణయ్య దంపతులు సహకరించగా ప్రసాదాలను చెవికుల వెంకట రమణయ్య దంపతులు వితరణ చేశారు.

వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-(ప్రొద్దుటూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని త్రీటౌన్ సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విగ్రహాల ఏర్పాటు చేస్తున్న కమిటీ మెంబర్లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విగ్రహాలు ఏర్పాటుచేయు సభ్యులు ఆయా స్టేషన్ల పరిధిలో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యుత్ తీగల దగ్గర విగ్రహాలు ఏర్పాటుచేయరాదన్నారు. పండుగ ప్రారంభం నుండి నిమజ్జనం వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు చిన్న పిల్లలను తీసుకుపోరాదని అన్నారు. లైట్ ఫెయిట్ అవ్వకముందే నిమజ్జనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హనుమంత్ పాల్గొన్నారు.

మానవత్వం చాటిన న్యాయవాది

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నగరంలో ప్రమాదవశాత్తు గాయాల పాలైన అనిల్ కుమార్ ను శుక్రవారం, మానవతావాది, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య స్థానిక జయభారత్ వైద్యశాలలో చేర్పించి మానవత్వం చాటారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడారు. అనిల్ కుమార్ నడవలేని స్థితిలో తీవ్ర గాయాలతో తనకు నగరంలో కనిపించాడని తెలిపారు. తాను హుటాహుటిన వైద్యశాలలో చేర్పించి, అతనికి తగు వైద్యం అందించేందుకు వైద్యులకు జరిగిన విషయాన్ని విన్నవించినట్లు తెలిపారు. దాంతో వైద్యులు అనిల్ కుమార్ కు తగు వైద్యాన్ని అందించి సేవ చేశారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో జీవిం చాలని కోరారు. మానవ సేవే మాధవ సేవ అనే దృక్పథంతో ప్రజలు మెలగాలని కోరారు. కక్షపూరితమైన స్వభావాలు లేకుండా మంచి పౌరు లుగా, ప్రతి ఒక్కరు సమాజంలో జీవించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. న్యాయవాది జే.విజయ్ కుమార్, రణవత్ లోకేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో టౌన్ బ్యాంక్

రూ.1.35కోట్ల ఆదాయం

టౌన్ బ్యాంక్ అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-(ప్రొద్దుటూరు: టౌన్ బ్యాంక్ను అభివృద్ధి పథంలో నడిపించడమే పాలకమండలి లక్ష్యం అని ప్రొద్దుటూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం టౌన్ బ్యాంక్ సమావేశ భవనం నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షులు బొగ్గుల వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం రూ.1.35కోట్ల ఆదాయంతో బ్యాంక్ ముందంజలో ఉందన్నారు. అలాగే బ్యాంక్ హెూల్డర్(డిపాజిట్ దారులకు) 10శాతం డివిడెంట్ ప్రకటించడం జరిగిందని, బ్యాంక్ అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు పాలకమండలి, సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు బి.ఎస్ మహమ్మద్ గౌస్, డైరెక్టర్లు వై.కుమార్ రెడ్డి, నందం సీతారామయ్య, కొత్తపల్లె కిశోర్కుమార్, పబ్బతి సురేష్, వేంపల్లె రాంభూపాల్ రెడ్డి, గంగాధర్, సి.సురేంద్రనాథ్ రెడ్డి, ఆళ్లగడ్డ విజయభాస్కర్ రెడ్డి, కె.ఖలీల్ బాష, బి.ఓబుళరెడ్డి, కే.నాగేంద్ర కుమార్, కే.సూర్య నారాయణ రెడ్డితో పాటు ఖాతాదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

దేవిపట్నం రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-(ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులోని హెూమస్పేటలో దేవిపట్నం రెస్టారెంట్ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని దేవిపట్నం రెస్టారెంట్ అధినేత గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం దేవిపట్నం రెస్టారెంట్ను సి.రామాంజనేయుల రెడ్డి దంపతులు పూజ చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ అధినేత గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవిపట్నం రెస్టారెంట్ను ఉడిపి హెూటల్లా కర్ణాటక మరియు రాయలసీమ రుచులు కలిపి అందజేస్తాం అన్నారు.

వికలాంగుల తొలగించిన పింఛన్‌లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర- కందుకూరు : అర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించి కూటమి ప్రభుత్వం వారి జీవితాలను సం క్షోభంలోకి నెట్టిందని, ఈ చర్య అత్యంత దుర్మార్గమైన దని, ప్రభుత్వం వెంటనేతొలగించి న వికలాంగుల పింఛన్లునరుద్ధరించాలనిసి పి ఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసి జిల్లా నాయకులు ఆర్, మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, నియోజకవర్గం లో వివిధ గ్రామాల్లో అనేక మందివికలాంగులకు అనర్హులు పేరుతో పించన్ లు తొలగించారని వెంటనే వారి పింఛన్‌లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మేస్త్రీ లకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు : రాపూరులోని శివకుమార్ సిమెంట్ శివకుమార్ అద్వార్యాన శివకుమా ర్ సిమెంట్ దుకాణంలో అంజనీ పోర్ట్ లేండ్ సిమెంట్ యొక్క క్వాలిటీ ఉత్పదన , సామర్థ్యం పై రాపూరు మండలం లోని తాపీ మేస్త్రీ సోద రులకు ఎజిఎం బి.సాంబ శివరా వు,జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ అంజనీ సిమెంట్ కంపేని యొక్క వివరాలతో తాపీ మేస్త్రీ లకు శక్తి సామర్థ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమనకి ముఖ్య అతిథిగా రాపూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజేష్ పాల్గోన ఈ కార్య క్రమంలో అంజనీ సిమెంట్ డీలర్ శివకుమార్, కంపెనీ టెక్నికల్ అధికారి బద్రినా యుడు,వెంకటగిరి నియేజక వర్గం లోని రాపూరు, డక్కి లి,గోనుపల్లి, సైదాపురం, తూమాయి రోడ్డు, పరి సర ప్రాంతాల నుండి 60 మంది తాపీ మేస్త్రలు ఈ కార్యక్రమ ములో పాల్గొన్నారని శివకుమార్ సిమెంట్ హోల్ సెల్ దుకాణం యజ మాని అంజనీ సిమెంట్ డీలర్ ఎదోటి శివ కుమా ర్ తెలియజెసారు.

మినీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర -రాపూరు : వెంకటగిరి నియోజక వర్గం,డక్కిలిలో శుభకా ర్యాలకు అనువుగా హైమావతి మినీ ఫంక్షన హాల్‌ను ఎంఎల్ఏ కురు గొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు.. చిన్న చిన్న శుభకార్యాలకు అన్ని హంగులతో మండల కేంద్రంలో మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని యజమాని కోటి యాదవ్ ను అభినందించారు.

పోకూరులో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని ఈ గడిచిన కాలంలో ప్రజలను ఎలా మోసం చేశారో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎంత నష్టపోయారో ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకి వివరిస్తూ వలేటివారిపాలెం మండలంలోని పోకూరు గ్రామంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్పి అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో విజయవంతంగానిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, తుళ్లూరి ఆదిలక్ష్మి,పొట్టేళ్ల క్రిష్టయ్య, గుత్తా గోపి,ఇరపని అంజయ్య, చప్పిడి రాధాకృష్ణ, కుమ్మరి మాల్యాద్రి, టెంకం కొండలరావు, జాగర్లమూడి రాంబాబు, నేతి మాధవ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, అత్తింటి నరసింహం, ఘట్టమనేని మాధవ, గౌతం బోయిన వెంకటేశ్వర్లు, సూరారెడ్డి మాధవరెడ్డి, ఘట్టమనేని శ్రీకాంత్, దామా సుబ్బరాయుడు, అత్తింటి చిన్నయ్య, అప్పన బోయిన రామయ్య, కంచర్ల కోటయ్య, మద్దాలి రామారావు, ఎద్దూరి దాస్, అంచాల యోహాన్, పసుమర్తి ప్రసాద్, అద్దంకి జకరయ్య, అంత్యాల మోషే, అంత్యాల ఏరియా, అంత్యల నిత్యన్యలు, షేక్ హుస్సేన్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మండలాలకు చేరుకున్న కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు

25 నుంచి పంపిణీకి ఏర్పాట్లు

విశాలాంధ్ర-కావలి: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రింటింగ్ కార్యాలయాల నుంచి మండలాలకు చేరాయి. ఈ నెల 25 నుంచి కార్డుల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మందికి పైగా రేషన్ కార్డులు అందజేయనున్నారు. దీనిపై కార్డుదారు ఫొటో, కుటుంబసభ్యుల వివరాలు ఉంటాయి. కొత్తగా స్మార్ట్ ఈ-పోస్ మెషీన్లనూ అందుబాటులోకి తీసుకురానున్నారు

చివరి దశలో పోర్టు రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు

విశాలాంధ్ర -మనుబోలు: గత రెండు సంవత్సరాలుగా పోర్ట్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు ఎన్ హెచ్ ఎ ఐ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు నిర్మాణం చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే, గతంలో పోర్ట్ రోడ్ లో అనేక ప్రమాదాలు ట్రాఫిక్ నిత్యం జామ్ అవుతుండడంతో పోర్టుకు వెళ్లే భారీ వాహనాలు ప్రమాదాలకు రోజు ఆటంకాలు ఏర్పడుతున్న నేపథ్యంలో అప్పటి ప్రభుత్వాలతో మాట్లాడి కోట్ల రూపాయలతో బ్రిడ్జి ని మంజూరు చేశారు. అప్పటినుండే ఇప్పటివరకు సరవేగంగా నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయి ముఖ్యంగా మనుబోలు వెంకటాచలం మండలాలకు అనుసం ధానంగా ఉండే పోర్టు రోడ్డు సర్వాంగ సుందరంగా తయారైంది అప్పయ్య గేటు నుండి గూడూరుకు వెళ్లే వాహనాలు బ్రిడ్జి పైనుండి రాకపోకలు సాగించనున్నాయి. పోర్టుకు వెళ్లే వాహనాలు సర్వీస్ రోడ్డు ద్వారా పోర్టుకు వెళ్ళనున్నాయి, అంతేకాకుండా కడప బద్వేలుకు వెళ్లే మార్గం కూడా పోర్ట్ రోడ్డు వద్ద మంజూరు అయిందని తొందరలో అది కార్యరూపం కానుందని స్థానికులు చెబుతున్నారు.దీంతో మనుబోలు మండలానికి ప్రత్యేక కళా ఏర్పడుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పోర్ట్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు చేస్తున్న అధికారులకు ప్రభుత్వాలకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. మండలంలో పోర్టు రోడ్డు బ్రిడ్జి ప్రత్యేకత సంతరించుకోనుంది. బ్రిడ్జి నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో త్వరలో ప్రారంభం కానున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయనున్నామని అన్నారు. ఏది ఏమైనా పోర్ట్ రోడ్డు నిర్మించుకొని ప్రారంభానికి నోచుకోవడం శుభ పరిణామం అని చెప్పవచ్చు

కాకానికి అభినందనలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర- ముత్తుకూరు: పలుకేసుల్లో రిమాండ్ లోఉండి దీనిపై విడుదలైన మాజీ మంత్రి కాకాని గవర్నర్ రెడ్డిని మండలానికి చెందిన ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బండెల వెంకటరమణయ్య, బ్రహ్మదేవం వైసీపీ నాయకులు మస్తాన్, నాయకులు గండవరపు సూరి, వల్లూరు మస్తాన్ తదితరులు శు క్రవారం తాడేపల్లిలోని కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయన కలిసి గజమాల శాలువాలతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అగ్ని మాట్లాడుతూ మచ్చలేని తమ నాయకుడి పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన అంతమాత్రాన కేసులు నిలబడేవి కావని తెలిపారు. కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే కాకుండా, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కూడా చర్యలు చేపట్టారు అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తను సైతం పేరెత్తి పలకరించే మనస్తత్వం కలిగిన వ్యక్తి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అని తెలిపారు. అందువల్లే ఆయనను కలిసేందుకు విజయవాడలను తాడేపల్లి కి రావడం జరిగిందని ఆయన తెలిపారు.

11 వ వార్డు పరిధిలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-కావలి: వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా అక్కడ వృద్ధులకు ఎలాంటి ఆసరలు, చట్టాలు వున్నాయి అనే అంశాలపై కావలి మండల న్యాయాధికారిక సంస్థ ఛైర్మన్ ఎ. గీతా వాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబర్ మరియు న్యాయవాది ఐ. సాయి ప్రసాద్ అక్కడ వున్న యస్. సి. కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యం గా పెద్దల పట్ల గౌరవంగా వుండాలి అని వారిని కించపరచడం, చులకన చేయకూడదు అని, కాలనీలో వున్న పిల్లలు అందరిని బడికి పంపించాలి అని, సమాజం లో గౌరవం గా జీవించాలని సాయి ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో న్యాయవాది జి. నరేష్, 11 వ వార్డు వెల్ఫేర్ సెక్రటరి కె. వెంకటేశ్వర్లు స్థానిక కాలనీ వృద్ధులు ప్రజలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించాలి

విశాలాంధ్ర-కావలి: సమాజంలో తెలిసి తెలియని వయసులో పిల్లలకు బాల్య వివాహాలు నిర్వహించడం ద్వారా వివాహ వ్యవస్థ బలహీన పడుతుందని లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు కావలి పట్టణంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించినారు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న బాల్య వివాహాలను నియంత్రించి బాల్య వివాహాలను నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు గిరిజన కాలనీలో పేదల నివసించే ప్రాంతాల్లో తెలిసి తెలియని వయసులో వివాహాలు నిర్వహిస్తున్నారు. ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దానికి ముఖ్య కారణం నిరక్షరాశిత పేదరికం వలన ఇలా జరుగుతుందని వ్యక్తం చేశారు ఆడపిల్లల కైతే 18 సంవత్సరాలు నిండాలి బాలురకైతే 21 సంవత్సరాలు వచ్చేవరకు ఆగి తదనంతరం వివాహాలు నిర్వహించుకోవచ్చునని తెలిపినారు ఎవరైనా సరే బాల్య వివాహాలు నిర్వహించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరం జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపినారు పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు సమాజం ప్రజలను చైతన్యపరిచి బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ కేంద్రం కార్యకర్త జివి శారద మహిళలు బి రాములమ్మ ఎన్ సుభాషిని ఎన్ తిరుపతమ్మ కే అనిత మరియు గర్భవతులు బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో భారత్ దర్శన్ కార్యక్రమం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని కేసమినేని పల్లి , వెరుబొట్లపల్లి స్కూళ్ళు, కలువాయి, కుల్లూరు కాలేజీలు లలో విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత్ దర్శన్ కార్యక్రమం శు క్రవారం ఆర్ఎస్ఎస్ ఇన్చార్జ్ హరికృష్ణ, ఆర్ఎస్ఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ నిర్వహించారు.భారతదేశ ఔన్నత్యాన్ని, స్వతంత్ర సమరయోధుల చేసిన మేలును విద్యార్థులకు వివరించారు.

పోలీస్ సిబ్బందికి కంప్యూటర్ బహుకరణ

విశాలాంధ్ర- కందుకూరు : నెల్లూరు జిల్లా పోలీసు శిక్షణ కళాశాల(డి టి సి) లో ప్రారంభం కాబోతున్న పోలీస్ కానిస్టేబుల్ శిక్షణలో భాగంగా కానిస్టేబుల్స్ కు సైబర్ క్రైమ్ పై అవగాహన,నూతన సాంకేతికత పై శిక్షణ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల తరపున అధునాతన కంప్యూటర్ ను కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్.ఐ బి.మహేంద్రకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు పాల్గొన్నారు.

విజిలెన్స్ సిఐకి ఇండియన్ పోలీస్ మెడల్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ అక్కిశెట్టి శ్రీహరి రావుకు ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది. ఇటీవల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుంచి ఆయన అత్యున్నతమైన ఇండియన్ పోలీస్ మెడల్ అందుకొన్నారు. సీఐ శ్రీహరిరావు స్వ గ్రామం నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నాయుడుపాలెం.

అత్యున్నత సేవలకు గాను..

శ్రీహరి రావు 2002లో రిజర్వు ఎస్ఐగా పోలీసు శాఖలో చేరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం సబ్ డివిజన్ లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చురుగ్గా విధులు నిర్వహించారు. ప్రకాశం జిల్లా లో ఎస్ ఐ గా వివిధ పోలీస్ స్టేషన్ లలో సమర్థవంతంగా నిజాయితీగా పని చేశారు. 2016 లో ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి పొంది నెల్లూరు జిల్లా అవినీతి నిరోధక శాఖలో మూడేళ్లపాటు విధులు నిర్వహించారు. 2019 లో రాజధాని ప్రాంతమైన తుళ్ళూరు పోలీస్ స్టేషన్కు ఇన్స్పెక్టర్గా మూడు రాజధానుల ప్రకటన సమయంలో క్లిష్ట పరిస్థితుల్లో పని చేసారు. 2021 నుంచి మూడేళ్లపాటు గుంటూరులోని విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంటు విభాగం0లో విధులు అంకితభావంతో నిర్వహించారు. గతేడాది నుంచి శ్రీహరిరావు నెల్లూరు విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఇండియన్ పోలీస్ మెడల్ పురస్కారాన్ని ప్రకటించింది. ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న శ్రీహరి రావు ను పలువురు శనివారం అభినందించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో కార్యాలయ అధికారులు సిబ్బంది ఆయనను అభినందించారు. కార్యక్రమంలో సిఐలు సుభాని, నరసింహారావు, తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఏఈ వెంకట్ రెడ్డి, సూపరిండెంట్ శశి భూషణ్ రెడ్డి ఏవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయండి

పర్యావరణాన్ని పరిరక్షించండి: ఏ ఎం సి డైరెక్టర్ బోలా శీను



విశాలాంధ్ర - మనుబోలు : మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ ఏఎంసి డైరెక్టర్ బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు తూచా తప్పకుండా సింగల్ విండో సిస్టం ద్వారా కమిటీ సభ్యులు కార్యాలయంలో సంప్రదించి అనుమతులు పొందాలన్నారు. వినాయక మండపాల కారణంగా ప్రజలకు, పాదచారులకు అసౌకర్యం లేకుండా,ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకుని ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తి పాటలతో సమయ పాలన పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. బ్రిటీష్ పాలనలో బానిసత్వం పెరుగుతున్న రోజుల్లో ఇందుల పండుగలకు బహిరంగ సభలకు ర్యాలీలకు అనుమతి లేని పరిస్థితులలో స్వాతంత్ర్య అనేది జాతీయత పునాదులపైనే నిలుస్తుందని ప్రతి భారతీయులలో హిందుత్వ భావాలు ఐక్యమత్యం పెరగాలని మొట్టమొదటిసారిగా 1893 లో వినాయక నవరాత్రులు మొదలుపెట్టారు. ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శం స్వరాజ్యం నా జన్మ హక్కు దాన్ని సాధించి తీరుతాననిలోక మాన్య శ్రీ బాల్ గంగాధర్ తిలక్ అన్నారు.

మైపాడును కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : మైపాడు బీచ్‌ను ఒక సమగ్ర ప్రణాళికతో.కేరళ తరహా టూరిజం సెంటర్ గాఅభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలెక్టర్ ఆనంద్ తో కలిసి మైపాడులో నిర్వహించిన బీచ్ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్, టూరిజం అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం బీచ్ సమీపంలో నిర్మిస్తున్న బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి ద్వారబంధర ప్రతిష్ఠ కార్యక్రమమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మైపాడు బీచ్ సమీపంలో వున్న ఉప్పు కాలువలో దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పి 4 కార్యక్రమం ద్వారా సిల్ట్ క్లియరెన్స్ కు ముందుకు వచ్చిన స్థానికులను అభినందించారు. ఈ సిల్ట్ క్లియరెన్స్ చేయడం ద్వారా మత్స్యకారుల బోట్లు నేరుగా సముద్రంలో వెళ్లేందుకు రూట్ క్లియర్ అవుతుందన్నారు. దాదాపు 6 కిలోమీటర్లు వున్న ఉప్పు కాలవలో కేరళ తరహా బోట్ రైడింగ్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. వీకెండ్స్ లో కుటుంబ సమేతంగా సరదాగా గడపాలంటే నెల్లూరు జిల్లాలో వున్న ఏకైక పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్.ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పర్యాటకులు నెల్లూరు నుంచి మైపాడు బీచ్ చేరుకోవడానికి రోడ్డు మార్గం ప్రధాన అవరోధంగా ఉండేదని గత ప్రభుత్వ హయాం లో కేవలం శిలా ఫలకానికే పరిమితం అయి వున్న మైపాడు నెల్లూరు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చాక కదలిక వచ్చిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. మైపాడులో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే హోటల్స్, రిసార్ట్లు, హోమ్ స్టేలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. టూరిస్టుల భద్రత కోసం బీచ్ లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మైపాడు బీచ్ తో పాటు ఇందుకూరు పేట మండలాన్ని అన్ని రంగాలలోఅభివృద్ధి చేయడమేతన లక్ష్యమన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొందాక ఇందుకూరు పేట మండలంలో లో ఓల్టేజి సమస్యను నివారించేందుకు కుడితి పాళెం వద్ద 33 %ఖు% విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో శంఖుస్థాపనకే పరిమితం అయి వున్న ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణాన్ని వేగవంతం చేసామన్నారు. పెన్నానదిపై ముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణం పూర్తయితే ఇందుకూరు పేట - విడవలూరు మండలాల మధ్య ప్రస్తుతం గంటల్లో వున్న ప్రయాణ దూరం నిమిషాలకు చేరుతుందన్నారు. బ్యారేజ్ వద్ద నిల్వ వున్న నీళ్లు భూమి లోనికి ఇంకడం ద్వారా తీరప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ఉప్పునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకూరు పేట మండల వాసులు విద్యుత్ బిల్లులు చెల్లించే విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని గత ప్రభుత్వం కోవూరు విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో విలీనం చేయాలనీ నిర్ణయం తీసుకుంటే తాను ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవిని ఒప్పించి ఇందుకూరు పేటలో వున్న విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని యధాస్థితిగా కొనసాగించేలా చేశానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేయడమే లక్ష్యంగాతన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇందుకూరుపేట తహసీల్దారు గోపికృష్ణ, ఎంపిడిఓ నాగేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి. పి ఎల్ రావు నరసింహులు గార్లతో పాటు టూరిజం, ఆర్ అండ్ బి అధికారులు పంచాయతీరాజ్ అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడులు- 11 మంది అరెస్ట్

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలం అయినటువంటి నారంపేట గ్రామ శివారులో, పేకాట స్థావరంపై ఆత్మకూరు సీఐ,నలుగురు ఎస్సైలు, పదిమంది కానిస్టేబుల దాడులు నిర్వహించగా 11 మంది పేకాట ఆడుతూ దొరకగా ,ఆ వ్యక్తుల నుండి 5,10,350 మరియు ఐదు సెల్ ఫోన్లు, రెండు స్కూటర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ మాట్లాడుతూ ఆత్మకూరు పరిధిలో ఎక్కడైనా,అసాంఘిక కార్యక్రమాలు కి పాల్పడిన వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని అయన అన్నారు.

పిడూరులో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం పిడూరు గ్రామం ఎస్టి కాలనీలో దెబ్బతిన్న ఇళ్లను మనుబోలు మండల అధికారులు నజీమునిసా, హౌసింగ్ ఏఈ శరత్ శుక్రవారం పరిశీలించారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిరుపేదలైన ఎస్టీల ఇళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. గత కొంతకాలంగా ఎస్టీలు నివాసముంటున్న ఇల్లు దెబ్బతిన్నాయని ముఖ్యంగా వర్షాకాలంలో ఇళ్లలో ఉండలేక ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ముఖ్యంగా టిడిపి సానుభూతి పరులని తమ ఇళ్ల నిర్మాణానికి ఎవరు పట్టించుకోలేదని ఎస్టీలు అధికారుల ఎదుట వాపోయారు.ఈ పరిశీలనలో ఇంచార్జ్ ఎంపీడీవో నజీమున్నీసా, ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ వెంకు రెడ్డి తదితరులు ఉన్నారు.

ఒంగోలు సిపిఐ సభకు

తరలి వెళ్తున్న కార్యకర్తలు : అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సిపిఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా నేడు ఒంగోలులో జరిగే ర్యాలీకి అధిక సంఖ్యలో నెల్లూరు జిల్లా నుంచి తరలి వెళ్లేందుకు నెల్లూరు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లోని అన్నిప్రాంతాల నుండి కార్యకర్తలు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు. నెల్లూరు నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయం రామకోటయ్య భవన్ నుండి నేటి ఉదయం 10గంటలు బయలుదేరుతున్నది అదేవిధంగా కోవూరు, ఆత్మకూరు, కందుకూరు, నెల్లూరు రూరల్, కావలి, ఉదయగిరి, సర్వేపల్లి నియోజకవర్గాల నుండి కూడా ప్రత్యేకంగా వాహనాలలో కార్యకర్తలు బయలుదేరి ఒంగోలు జరిగే ర్యాలీలో, బహిరంగ సభలో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి అరిగెల సాయి తెలిపారు.

29 నుంచి తెలుగు భాషా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: తెలుగు భాషా, సాహితీ, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి తెలుగు భాషా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు, నిర్వాహకులు సుబ్బనాయుడు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజులపాటు స్థానిక టౌన్ హాలులో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఉత్సవాలను నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలకు సాహితీవేత్తలు, ప్రముఖ రచయితలు, కవులు పాల్గొంటారని తెలిపారు. కవి సమ్మేళనాలు, పత్ర సమర్పణలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలకు పుర ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.